జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 15-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 100 పేజీలు: 8 వెల : రూ.7




జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com


జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి సహకరిస్తున్న పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులకు
78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
- ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 15-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 100 పేజీలు: 8 వెల : రూ.7



# నీకోదండం

*** టెక్కలిలో ఉద్యోగం.. విశాఖలో నివాసం * పారిశ్రామిక వాడలో అక్రమంగా స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వేసిన ఘనుడు * సబ్సిడీ ఇవ్వకుండా నొక్కేసిన లైన్ఇన్‌స్పెక్టర్ కోదండరావు* ప్రైవేట్ పోల్స్‌తో కాసులు వసూలు * పలాసలో పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడిన వైనం * విజిలెన్స్‌కు చిక్కి మేనేజ్ చేసుకున్న మోసగాడు * సారవకోటకు బదిలీ.. ఆపై పదోన్నతిపై టెక్కలికి బదిలీ * కోదండం లీలలపై కథలు కథలు**

**శ్రీకాకుళం, ఆగస్టు 14 (వార్త):**టెక్కలిలో లైన్ఇన్‌స్పెక్టర్ కోదండరావు అవినీతి, అక్రమాలపై కథలు కథలు వినిపిస్తున్నాయి. టెక్కలిలో ఉద్యోగం.. విశాఖలో నివాసముంటున్నాడు. వారానికి మూడు రోజులు ఇక్కడు.. మూడు రోజులు అక్కడ ఉంటూ విధులు నిర్వహిస్తున్నాడని ఆ శాఖ సిబ్బందే చెబుతున్నారు. ఫోన్ల మీదే మేనేజ్ చేస్తున్నాడు. ఆ శాఖ ఉన్నతాధికారులు ఎవరైనా నిలదీస్తే.. మీ బాగోతం నాకు తెలుసని.. నాకు రాజకీయ నాయకులతో సంబంధాలు ఉన్నాయని బదులిస్తుండడంతో మనకెందుకురా ఈ తలనొప్పి అని వారు మౌనం వహిస్తున్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నపుడు వైఎస్ఆర్‌సీపీ యూనియన్ ఉండేవాడు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం రావడంతో ఇప్పుడు 1104 యూనియన్‌లో చేరిపోయాడు. టెక్కలిలో ఎవరికైనా మీటరు కావాలన్నా, స్తంభాలు మార్చాలన్నా, ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలన్నా ఇతగాడికి అదనంగా కాసులు పడితేనే అవి మంజూరవుతాయి. లేకుంటే వారాలు, నెలలు పెండింగ్‌లో పెట్టించేస్తాడు.. ఈ ఘనుడు. టెక్కలి ఎన్టీఆర్ కాలనీలో స్తంభాలు దూరం దూరంగా ఉంటాయి. వాటిని దగ్గర దగ్గరలో వేయిస్తానని చెప్పి ముడుపులు బాగా వసూలు చేశాడన్న విమర్శలు ఉన్నాయి. టెక్కలి నుంచి తెంబూరు వెళ్లే రోడ్డులో రియల్ వెంచర్లు బాగా పెరిగాయి. ఆయా ప్రాంతాలకు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు వేసేందుకు సైతం మనోడే కాసులు వసూలు చేసి మిగతా సిబ్బందికి ఇస్తుంటాడట. ప్రైవేట్ వర్కర్స్‌తోనే ఎక్కువగా పనులు చేయిస్తుంటాడు.

## సబ్సిడీ నిధులు స్వాహా..

పలాసలో కోదండరావు పనిచేస్తున్న సమయంలో పారిశ్రామిక వాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఇవ్వాల్సిన సబ్సిడీ మీటర్లు సుమారు 30 వరకూ మనోడే ఇచ్చాడు. అయితే ఈ మీటర్లు ఇవ్వడం కోసం లక్షలు వసూలు చేశాడన్న ఆరోపణలు ఉన్నాయి. పారిశ్రామిక వాడలో స్తంభాలను అనధికారికంగా వేస్తూ యజమానుల నుంచి కాసులు దండుకున్నాడు. సబ్సిడీ మీటర్ల పేరిట ఒక్కో పారిశ్రామికవేత్త నుంచి సుమారు రూ.50వేలు వరకూ వసూలు చేశాడు. దీనిపై కొందరు విద్యుత్ శాఖకు ఫిర్యాదులు కూడా చేశారు.

## పేకాట ఆడుతూ పట్టుబడ్డ కోదండరావు

పలాసలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కోదండరావు పేకాట ఆడుతుండగా అప్పట్లో ఉన్న ఎస్ఐ రమణ పట్టుకున్నారు. మనోడి అక్రమాలపై పలువురు ఫిర్యాదులు చేయడంతో విజిలెన్స్ అధికారులు అతడిపై దాడి చేశారు. ఆ శాఖ ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధుల కాళ్లుపట్టుకుని ఆ కేసుల నుంచి బయటపడి సారవకోటకు బదిలీ అయ్యాడు. ఆ తర్వాత పదోన్నతిపై మళ్లీ టెక్కలికి బదిలీ అయ్యాడు. పలాసలో మనోడికి కాసుల వర్షం కురియడంతో తిరిగి పలాస వచ్చేందుకు నానా ప్రయత్నాలు చేసుకుంటున్నాడట.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం







# నేడు పంద్రాగస్టు సంబరం

* ముస్తాబైన ఆర్ట్స్ కళాశాల మైదానం
* 224 మందికి ప్రశంసాపత్రాలు

**శ్రీకాకుళం, ఆగస్టు 15 (వార్త):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో స్వాతంత్ర్యదినోత్సవాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. 90 శాఖలకు సంబంధించి 224 మందికి ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. ఇప్పటికే ఆర్ట్స్ కళాశాల మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

## దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా

ఆజాది కా అమృత్ మహెూత్సవ్ లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. జాతీయ సమైక్యతను చాటి చెప్పేలా ప్రతి పౌరుడు తన ఇంటి పైన మువ్వన్నెల జెండాను ఎగుర వేయాలని కోరారు. బుధవారం కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని అనంతరం మాట్లాడారు. క్యాంపు కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలపై జిల్లా టూరిజం అధికారి నారాయణరావుతో కలిసి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అన్ని పాఠశాలల్లో పిల్లలతో ప్రతిజ్ఞ చేయించి జాతీయ జెండాలను చేత పట్టి రాలీలు నిర్వహించాలని, వాటి ఫోటోలను తీసి హర్ ఘర్ తిరంగా వెబ్సైటు నందు అప్లోడ్ చేయాలనీ జిల్లా విద్యా శాఖాధికారి కి సూచించారు. పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి పంచాయతిలో జాతీయ సమైక్యత పై పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ పోటీల కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మైనర్ పంచాయతీకి రూ.10వేలు చొప్పున, మేజర్ పంచాయతీకి రూ.25వేలు చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలతో కూడా పెద్ద ఎత్తున జెండాలను చేత పట్టి గ్రామాల్లో రాలీలను నిర్వహించాలని డి.ఆర్.డి.ఏ పి.డి. కల్యాణ చక్రవర్తి కి సూచించారు. మండల ప్రధాన కేంద్రాల్లో, అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు సేల్ఫీ దిగి ఫోటో ను వెబ్సైటు నందు అప్లోడ్ చేయాలనీ మండల అధికారులకు, కళాశాలల యాజమాన్యాలకు తెలిపారు. అదే విధంగా మున్సిపాలిటీలలో, బస్సు స్టాండ్లలో, రైల్వే స్టేషన్ వద్ద ప్రాముఖ్యత ఉన్న కూడళ్ళ లో సేల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలనీ, ఫోటోలు దిగి అప్లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. సాయంత్రం జరిగే అట్ హెూం కార్యక్రమానికి జిల్లాకు చెందిన ప్రముఖులను ఆహ్వానించి దేశభక్తి గీతాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎటు చూసినా దేశ భక్తిని పెంపొందించే కార్యక్రమాలు జరగాలని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు.




## జాతీయ జెండాతో.. మత్స్యకారులు

**సంతబొమ్మాళి, ఆగస్టు 14 (వార్త):** భావనపాడు ఫిషింగ్ హార్బర్ ఏరియాలో స్థానిక సొసైటీ అధ్యక్షుడు గోరకల ఆదినారాయణ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర వేడుకలు సంద ర్భంగా బుధవారం ఉప్పుటేరులో జాతీయ జెండాలతో మత్స్యకారులు సందడి చేశారు. అలాగే బోలో స్వాతంత్ర భారత్ కే జై అంటూ మత్స్యకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ డీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మత్స్యకారు సొసైటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రతి ఫైబర్ బోర్డు ఫైబర్ తెప్పలకు జాతీయ జెండా కట్టి దేశభక్తిని చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో భావనపాడు మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు గోరకల ఆదినారాయణ, టెక్కలి మత్స్యశాఖాధికారి ధర్మరాజు పాత్రో, మాజీ సర్పంచ్ కారాడ పోతయ్య, భావనపాడు సొసైటీ డైరెక్టర్ వంక కొర్లయ్య, రామ్ స్వామి, టిడిపి నాయకులు, మత్స్యకారు ప్రతినిధులు అర్జ దానేసు, బై.తులసీదాసు, నీలాపు రాజు, అప్పలకొండ, అప్పలస్వామి, సాగర్ మిత్ర శ్రీకాంత్ రెడ్డి, నవీన్, గాయత్రి, విఎఫ్ఏ వెంకటేష్, కల్పన, మత్స్యకారులు







జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## మైదానాన్ని బాగు చేసిన పూర్వ విద్యార్థులు

నరసన్నపేట, ఆగస్టు 14(వార్త): బొరిగివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి పాఠశాల పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. విద్యార్థులే నిధులు సేకరించి మైదానాన్ని బాగు చేసేందుకు శ్రీకారం చుట్టారు. పగటిపూట పనులు చేపడితే విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతాయన్న ఉద్దేశంతో రాత్రివేళ పనులు చేపట్టామని వారు తెలిపారు. స్థానిక క్రీడా మైదానాన్ని బాగు చేసుకోవడం తమకు ఎంతో తృప్తిని ఇచ్చిందని స్పష్టం చేశారు.

# పూర్ పాలన



**ఆమదాలవలస పురపాలక సంఘంలో పాలన పడకేసింది. దీంతో ఎక్కడి వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా సమస్యలు పేరుకుపోతున్నాయి. కానీ అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. దున్నపోతు మీద వర్షం పడితే దులిపేసుకున్నట్టు..సమస్యలపై దృష్టి పెట్టమని ప్రజలు ఎంత మొత్తుకుంటున్నా వారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సమస్యలను పరిష్కరించాలని పురపాలక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.**

**-తూతూమంత్రంగా మౌలిక వసతులు - పన్నులు వసూలు చేయడం తప్ప సేవలు శూన్యం**

**- నేటికీ నోచుకోని ఫిర్యాదుల విభాగం - ఇప్పటికైనా స్పందించాలని ప్రజలు వేడుకోలు**

**(ఆమదాలవలస)**

ఆమదాలవలస పురపాలక సంఘ అధికారుల పాలన అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారులు, తాగునీరు, కాలువలు, వీధి దీపాలు, ఇలా ప్రతి విషయంలోనూ జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పన్నులు చెల్లించకపోతే నోటీసులు ఇవ్వడం తప్ప ప్రజా సమస్యలు పట్టించుకొనే అధికారులు లేకపోవడం తమ దౌర్భాగ్యమని వాపోతున్నారు. పదేళ్ల క్రితం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఫిర్యాదుల విభాగం నిర్వహించి, వాటిపై త్వరగా అధికారులు స్పందించే వారు. అప్పట్లో తాత్కాలికంగా నిలిపివేసిన ఈ కార్యక్రమం నేటికీ ప్రారంభం కాకపోవడంతో అధికారులు ప్రజా సమస్యలపై ఎంత దృష్టి సారిస్తున్నారో అర్థమవుతోంది. ప్రస్తుతం ఒక సమస్యపై ఫిర్యాదు చేయాలంటే పురపాలక సంఘం కార్యాలయంలో పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

**అడుగడుగునా సమస్యలే..**

ఆమదాలవలస పురపాలక సంఘంలో అడుగడుగునా సమస్యలు నెలకొన్నాయి. రోజూ ఏదో ఒకచోట తాగునీటి పైపులైన్లు లీకేజీతో భారీగా తాగునీరు వృథా అవుతోంది. పట్టణ శివారు ప్రాంతాలతో పాటు పట్టణ నడిబొడ్డున ఉన్న అనేక ప్రాంతాల్లో తాగునీటి కుళాయిలు నేటికీ ఏర్పాటు చేయలేదు.వరదా వారి క్వార్టర్స్, కొత్తకోట వారి వీధి, పూజారిపేట, మెట్టక్కివలస తదితర ప్రాంతాల్లో తాగునీటి కొళాయిలకు అక్రమంగా మోటార్లు అమర్చి, తాగునీటి చౌర్యానికి పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో మిగిలిన కుటుంబాలకు తాగునీరందడం లేదు. అనేక చోట్ల వీధి దీపాలు, లో ఓల్టేజీ సమస్యలు నిత్యం పునరావృతమవుతూనే ఉన్నాయి. కాలువలు లేని అనేక ప్రాంతాల్లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అనేక వీధుల్లో రహదారుల నిర్మాణం పూర్తి కాలేదు. కానీ నూతన రహదారుల నిర్మాణంలో అధికారుల జాప్యం కనిపిస్తోంది. అనవసరమైన చోట రహదారి నిర్మించడం, అవసరమైన చోట నిర్మించకపోవడమనే పరిస్థితికి జూనియర్ కాలేజీ రోడ్డు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది. వీధుల్లో రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను కూడా తొలగించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించకపోవడంలో పురపాలక అధికారులు పూర్తిగా విఫ లమయ్యారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. చెరువుల ఆక్రమణలు విచ్చలవిడిగా జరుగుతున్నా నియంత్రణ మాత్రం కొంచెం కూడా లేదు. ఎక్కడాలేనివిధంగా పురపాలక సంఘం పరిధిలో 111 చెరువులు ఉన్నాయనే విషయం నమ్మలేని నిజం. చెరువులను ఆక్రమించడం క్షమించరాని నేరమని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇక్కడ మాత్రం ఇప్పటికే సుమారు 50 శాతం చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. కొన్ని చెరువులు పూర్తిగా కనుమరుగయ్యాయి. అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరించడమేంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక అధికారులు కళ్లు తెరచి ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సి ఉంది. ప్రజా సమస్యల స్వీకరణకు ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేయాలని పుర ప్రజలు కోరుతున్నారు.





## మేలైన యాజమాన్య పద్ధతిలో అధిక దిగుబడులు

మెళియాపుట్టి, ఆగస్టు 14 (వార్త): రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించేలా ముందడుగు వేయాలని పలాస వ్యవసాయ సహాయ సంచాలకుడు లింగాల వెంకట మధుబాబు సూచించారు. వ్యవసాయాధికారి దానకర్ణుడు నేతృత్వంలో ముకుందాపురం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించాలని కోరారు. పంట కాలంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచేలా పొలంబడి నిర్వహిస్తున్నామన్నారు. ఉత్పత్తి అధిక మొత్తంలో సాధన దిశగా ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమం జరుగుతోందన్నారు.పొలాల్లో పక్షి స్థావరాలు, పసుపు పల్లెపు ఎరలు, పొలం గట్ల పైన ఎర పంటగా బంతి నాటాలని సూచించారు. ధ్రువీకరణ చేసిన ఉత్పత్తులను ఎఫ్‌పీవో ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో వీఏఏలు ఝాన్సీ, పుష్ప, ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.






## తహసీల్దార్ లక్ష్మీనారాయణకు సత్కారం

జలుమూరు, ఆగస్టు 14(వార్త):జలుమూరు తహసీల్దార్ జి.లక్ష్మీనారాయణను శ్రీకాకుళం జిల్లా సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బలగ రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జామన రామారావు, జిల్లా ఉపాధ్యక్షుడు డి.త్రినాథరావు పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు సంఘ సమస్యలను విన్నవించారు. దీంతో స్పందించిన తహసీల్దార్.. పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఏకరూప దుస్తుల వితరణ



నరసన్నపేట, ఆగస్టు 14(వార్త): అడివి నారాయణవలస పాఠశాలలో 25 మంది విద్యార్థులకు శిమ్మ లక్ష్మణరావు ఏకరూప దుస్తులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మందస ఎంపీడీవోగా తిరుమలరావు

మందస,ఆగస్టు 14(వార్త): మందస మండల అభివృద్ధి అధికారిగా వాయలపల్లి తిరుమలరావు నియమితులయ్యారు. ఎన్నికల ముందు ఆయన మందసలోనే పని చేశారు. ఎలక్షన్ కోడ్‌తో విజయనగరం జిల్లా జామి ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. తిరుమలరావుకు మంచి అధికారిగా గుర్తింపు ఉంది. ఎవరికైనా సాయపడడంతో పాటు సామాజికపరంగా ఆదుకునేవారు. రాజకీయాలకు అతీతంగా పని చేయడం తిరుమలరావు నైజం. జామి నుంచి రిలీవ్ అయిన ఆయన మందస ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన మళ్లీ ఇక్కడకు రావడంపై పంచాయతీరాజ్ విస్తరణాధికారి అరసాడ రఘుపతిరావు, పరిపాలనాధికారి బూరగాన రుష్యేశ్వరరావు, జేఏ హనుమంతు సురేష్, ఎస్.ధనలక్ష్మి, బైపల్లి మోహనరావు, గొనియా ఇందిర, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మజ్జి సోమేషు, కార్యదర్శి గోరు పద్మావతి, కుప్పిలి జయప్రకాశ్ హర్షం వ్యక్తం చేశారు.



## మంత్రి పవన్‌కల్యాణ్‌కు అభినందనలు



జలుమూరు, ఆగస్టు 14 (వార్త): రాష్ట్రంలో భ్రష్టుపట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థను పునఃపరిశీలించి గ్రామ స్వరాజ్యాన్ని కాపాడిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌కు.. నరసన్నపేట నియోజకవర్గ టీడీపీ రైతు విభాగ కన్వీనర్, చల్లవానిపేట పంచాయతీ సర్పంచ్ పంచరెడ్డి రామచంద్రరావు అభినందనలు తెలిపారు. గతంలో లేని విధంగా పంచాయతీల్లో స్వాతంత్ర దినోత్సవ నిర్వహణకు రూ.10వేలు ప్రకటించడం ఆనందదాయకమన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



సారవకోట, ఆగస్టు 14 (వార్త): సారవకోట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు జిల్లా వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బందితో వైరల్ జ్వరాలపై చర్చించారు. అనంతరం రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్‌కుమార్, వైద్యాధికారిణి సౌమ్య ఉన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 14 (వార్త): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. మన అందరికీ ఇది అత్యంత వైభవోపేతమైన, శుభప్రదమైన సందర్భమని పేర్కొన్నారు. పిల్లలు, యువజనులు వయోవృద్ధులు, ప్రతి చోటా, ఈ స్వేచ్ఛా ఉత్సవాన్ని నిర్వహణకు ఉత్తేజంతో సన్నద్ధమవుతుంటే నాకు ఎంతో ఆనందం, గర్వం కలుగుతున్నాయన్నారు. సహనమే సంస్కారం... అహింసా పథమే మనమార్గం... త్యాగధనుల త్యాగంతో సూర్యునిగా వెలుగొందుతున్న దేశం మన భారతదేశమని పేర్కొన్నారు.

## సకల గుణాభిరాముడు శ్రీరాముడు

**- రామతీర్థాలలోని శ్రీరాముని దర్శించుకున్న ఎమ్మెల్యే శంకర్**
**- ఆలయంలో ప్రత్యేక పూజలు**
**- స్వామివారి ఆశీర్వచనాలు అందించిన ఆలయ అర్చకులు**

శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 14(వార్త): సకల గుణాలు కలిగిన ఒకే ఒక వ్యక్తి శ్రీరాముడని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రామతీర్థాలులోని శ్రీరామ మందిరాన్ని బుధవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే శంకర్‌కు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ధర్మం తప్పనివాడిగా, పితృవాక్య పరిపాలకుడిగా, ప్రజలను తన సొంత బిడ్డలుగా పాలిస్తూ రామరాజ్యాన్ని ఏర్పాటు చేశాడని చెప్పారు. ఆదర్శప్రాయుడిగా పిలుస్తారని తెలిపారు. పరిపూర్ణమైన మానవుడిగా ప్రవర్తించాడని,మనిషి ఎదుర్కొనే బాధలు కష్టాలు, సుఖాలు అన్నీ చవిచూశారని వివరించారు. మనిషి జన్మకు ఉన్న విశిష్టతను చాటి చెప్పిన వ్యక్తి శ్రీరాముడు అని స్పష్టం చేశారు. తండ్రి మాటకు విలువిచ్చి 14 సంవత్సరాలు వనవాసం చేసి ఎన్నో కష్టాలు అనుభవించాడన్నారు. శ్రీరాముడు ఆదర్శవంతమైన కొడుకుగా, ఆదర్శమైన భర్తగా పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. అనంతరం అర్చకులు స్వామివారి విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అశోక్‌ను కలిసిన ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 14(వార్త) : మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజును ఎమ్మెల్యే గొండు శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. విజయనగరంలోని ఆయన నివాసానికి బుధవారం శంకర్ చేరుకుని ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజకీయ పరిస్థితులు, ఇతర అంశాలపై ఇరువురూ కూలంకుషంగా చర్చించారు.

## ఆక్రమణకు గురైన బ్రాహ్మణరేవు రహదారి

**(జలుమూరు)**

శ్రీముఖలింగం గ్రామంలో బ్రాహ్మణులు నదికి పోయే రహదారిని ఆ పక్కన వ్యవసాయం చేసే రైతులు ఆక్రమించుకుని తమ సొంత భూమిలో కలిపేసుకున్నారు. దీనిపై ఎంతమంది అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. గత ప్రభుత్వ హయాంలో స్పందనలో నాలుగు, ఐదు సార్లు ఫిర్యాదు చేస్తే మండల రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా రహదారి మార్గాన్ని గుర్తించి వెళ్లిపోయారు తప్ప తగిన చర్యలు తీసుకోలేదు.

ఇకనైనా ఆ రహదారికి మోక్షం కల్పించాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.



## రైతులకు మెరుగైన సాగు పద్ధతులు



నరసన్నపేట, ఆగస్టు 14 (వార్త): పొలంబడి ద్వారా రైతులకు మెరుగైన సాగు పద్ధతులను తెలిపేందుకు వీవీఏలు మరింత కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి సునీత కోరారు. నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామంలో ఆమె పొలంబడి నిర్వహించారు. రైతులను సన్నద్ధం చేసేందుకు శిక్షణ ఇచ్చారు. ఎంపిక చేసుకున్న వరి, కంది పంటలపై సమగ్ర యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు.

## నానో ఎరువుల ద్వారా సత్ఫలితాలు



సారవకోట, ఆగస్టు 14(వార్త):మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చిన నానో యూరియా, నానో డీఏపీల వినియోగంపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రభారతి సూచించారు. సారవకోట మండలం అవలంగిలో రైతు కింజరాపు గోవిందరావు తన వరి పొలంలో మంగళవారం డ్రోన్ సహాయంతో చేపట్టిన ఎరువుల పిచికారిని ఏడీ పరిశీలించి, అన్నదాతలకు పలు సూచనలు చేశారు. నానో ఎరువుల వాడకం పెరగాలని తద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని ఏవో వెంకటరావు తెలిపారు.

## ఫిర్యాదుపై విచారణ పట్టిన ఏపీడీ



జలుమూరు, ఆగస్టు 14 (వార్త): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కరకవలస క్షేత్ర సహాయకులు పేడాడ ఈశ్వరరావుపై పేడాడ రామారావు ఇచ్చిన ఫిర్యాదుపై బుధవారం నరసన్నపేట క్లస్టర్ ఏపీడీ బి.మురళీ కృష్ణ విచారణ చేపట్టారు.అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఆయన వెంట శేఖర్, పంచాయతీ కార్యదర్శి ఉపాధి సిబ్బంది ఉన్నారు.

## జోరుగా క్రీడా పోటీలు




మందస, ఆగస్టు 14 (వార్త): స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాఠశాలలు, విద్యాసంస్థల్లో క్రీడా పోటీలు జోరుగా సాగాయి. విద్యార్థులు చూపరుల కేరింతల నడుమ లక్ష్యాన్ని సాధించాలన్న పట్టుదలతో ఆడారు. తమ జట్టు విజయం సాధించాలన్న ధ్యేయంతో ముందుకు సాగారు. శాతావాహన విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ పోటీలను పీఈటీ బత్తిని తారకేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా.. వారంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు.




## ఇచ్ఛాపురం చేరుకున్న నర్మదానంద స్వామీజీ యాత్ర



ఇచ్ఛాపురం, ఆగస్టు 14(వార్త): మధ్యప్రదేశ్ ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నుండి70 కిలోమీటర్లు దూరంలో ఉన్న మహేశ్వర గ్రామం నుంచి నర్మదానంద స్వామీజీ భారతదేశ యాత్ర చేపడుతున్నారు. సనాతన ధర్మం పరిరక్షణకు జలపతిరాం గురువు ఆశ్రమం నుంచి బయలుదేరిన యాత్ర 14 రాష్ట్రాలు పూర్తి చేసుకుని ఆంధ్రప్రదేశ్లోకి అడుగు పెట్టింది. ఈ యాత్రకు స్థానిక విశ్వ హిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు స్వాగతం పలికారు. ఇప్పటివరకు 14 రాష్ట్రాల్లో శక్తి పీఠాల్లో దర్శించుకుని తమిళనాడు మహారాష్ట్ర మీదుగా గుజరాత్ వరకు యాత్ర కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 11,000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. భారతదేశం విశ్వగురు స్థానంలో నిలవాలన్నదే తన ఆశయం అని చెప్పారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పాక తులసీదాస్ రెడ్డి, ఎ. సత్యంరెడ్డి, ఎ.మోహన్, వెంకటరమణ, సదాశివుని శ్రీను, మాటూరి సూర్యం, కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## శ్రీముఖలింగాన్ని దర్శించిన మాజీ ఎమ్మెల్సీ గాదె

సారవకోట ఆగస్టు 14(వార్త): ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీముఖలింగం క్షేత్రాన్ని బుధవారం సాయంత్రం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు దర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎన్నికల ప్రచారాన్ని అక్కడే ప్రారంభించారు. ఆయన వెంట పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఇప్పిలి వేణుగోపాలరావు, మండల అధ్యక్షుడు చల్ల దుర్గాప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు



## బొంపాడ సంస్మరణార్థం కుమారుల వితరణ

మందస, ఆగస్టు 14 (వార్త): మందసకు చెందిన బొంపాడ కృష్ణారావు మాస్టారు వర్థంతిరోజున ఆయన కుమారులు వెంకటఅప్పారావు, ఉమామహేశ్వరరావు, కృష్ణారావు శ్రీరాజాశ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సాయం అందించి, దాతృత్వం చాటుకున్నారు. కార్యక్రమం లో రిటైర్డ్ ఉపాధ్యాయుడు బనిశెట్టి చిన్నయ్య, మందస హైస్కూల్ ఓల్డ్ బిల్డింగ్ రెనోవేషన్ ప్రతినిధి శిస్టు సోమనాథ్ ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ

**శ్రీకాకుళం లీగల్, ఆగస్టు 14 (వార్త):** జిల్లా లోక్ అదాలత్‌లలో ఎక్కువ కేసులు రాజీ అవుతున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా కోర్టు భవ నంలో బుధవారం ఇన్సూరెన్సు కంపెనీలు, న్యాయవాదులు, బ్యాంకర్లతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులు, బ్యాంకు సంబంధించిన కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు, న్యాయవాదులు వై.సూర్యారావు, ఎల్.గోవిందరాజులు, ఎం జనార్ధన, బీఎస్ చలం, కె.జీవరత్నం, బ్యాంకు ప్రతినిధులు, ఇన్సూరెన్స్ కంపెనీ, శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

### * గ్రామాల వారీ సదస్సుల నిర్వహణకు ప్రణాళిక * కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**శ్రీకాకుళం, ఆగస్టు 14(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. రెవెన్యూ యంత్రాంగం మొత్తం సమాయత్తం కావాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్, ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డితో కలసి బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ముందస్తు ఏర్పాట్లపై కన్వర్జెన్సీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. 45 రోజుల పాటు రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా ఏ గ్రామంలో సదస్సులు నిర్వహిస్తామనే అంశంపై తగు ప్రణాళికను పకడ్బందీగా సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా మ్యూటేషన్, వెబ్ ల్యాండ్‌లో కరక్షన్‌లు, 1బి, దారి సమస్య, భూ తగాదాలు ఎక్కువగా ఉంటాయని, ఇలాంటి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సదస్సులను నిర్వహిస్తున్నదని, ఇందుకు అవసరమైన రికార్డులను అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి అన్ని విషయాలను పరిశీలించి అందుకు సంబంధించి రికార్డులను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి తహశీల్దార్ ప్రాథమికంగా వారి పరిధిలో ఏ రెవెన్యూ గ్రామంలో ఎక్కువ సమస్యలు వచ్చే అంశం పై ఒక నిర్ధారణకు వచ్చేందుకు గత ఆరు నెలల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించాలని, రెవెన్యూ సదస్సుల నిర్వహణలో మొదటి ప్రాధాన్యతగా ఆ గ్రామాలలో సదస్సులు నిర్వహించడం ద్వారా ఒత్తిడి తగ్గుతుందని, తీసుకున్న అర్జీల పై 45 రోజుల అనంతరం మరో 45 రోజులలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి మండల బృందం సమర్థవంతంగా పని చేయాలన్నారు. సదస్సుల్లో మండల సర్వేయర్, దేవాదాయ, వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్, అటవీ శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియామకంతో పాటు ఆర్.డి.ఓ లు వారి డివిజన్ పరిధిలో మండలాలలో జరుగు సదస్సుల నిర్వహణను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. సదస్సుల నిర్వహణకు ముందుగానే వి.ఆర్.ఓ.లు, వి.ఆర్.ఏ లు, రెవెన్యూ సిబ్బందితో తహశీల్దార్లు ముందస్తు సమావేశం నిర్వహించుకుని, సదస్సుల నిర్వహణ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. సదస్సులో తహశీల్దార్ లు, ఆర్.ఐ, సర్వేయర్లు అన్ని రకాల రికార్డులను తీసుకు వచ్చి పరిశీలించడంతో పాటు ఏ సమస్యకైనా నిర్ణీత సమయంలోపు నోటిసులిచ్చి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏ రోజున ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామనే అంశాన్ని ప్రజలకు తెలిసేలా పత్రికల ద్వారా, టాం టాం ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శాసన సభ్యులు, డిఆర్ఓ రెవిన్యూ సదస్సుల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. పాత పట్టాదారు పాస్ పుస్తకాల స్థానంలో కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. సమావేశంలో శాసన సభ్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల అందజేసిన సూచనలు పరిశీలించడం జరిగిందని, పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో శ్రీకాకుళం, నరసన్నపేట, ఎచ్చెర్ల ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఎన్ ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ భూ తగాదాలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారానికి గ్రామానికి వెళ్లి రెవెన్యూ సదస్సు నిర్వహించి పరిష్కారం చూపడం ఒక శుభ పరిణామమన్నారు. రైతుకి తనకు సంబంధించిన భూమి తమ పేరున ఉందో లేదో తెలుసుకునే అవకాశం కూడా కల్పించాలన్నారు. ప్రభుత్వ భూములు కూడా కొందరు వ్యక్తులు కబ్జా చేశారని అటువంటి భూములు రక్షించుకోవడానికి ఇది మంచి అవకాశం అన్నారు. రీ సర్వే అంతా గందరగోళమని, 45 రోజులు రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్న ఈ సదస్సులు ప్రతి ఒక్కరికి మంచి అవకాశం అన్నారు. గ్రామాల్లో ముందుగా దండోరా వేయించి రెవిన్యూ సదస్సుల ఆవశ్యకతను విస్తృత ప్రచారం చేయాలన్నారు. చాలామంది రైతుల నుండి తమ భూములు అక్రమనకు గురయ్యాయని వినతులు వస్తున్నాయన్నారు. రెవెన్యూ సదస్సులు విజయవంతం అవ్వడానికి సచివాల స్థాయిలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకుని విస్తృత ప్రచారం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమం చేపట్టిందని, సమస్యలు రెవిన్యూ సమస్యలు అధికమన్నారు. అందరూ మనసు పెట్టి ఒకయజ్ఞంలా ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. గ్రామాల్లో వలసలు వెళ్లిన వారికి కూడా ఈ కార్యక్రమం వివరాలు తెలియజేసేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పీఎంజే బాబు, గోవిందరావు, బిర్లంగి ఉమా మహేశ్వరరావు, రౌతు శంకర రావు, జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, టెక్కలి, పలాస రెవిన్యూ డివిజనల్ అధికారి సుదర్శన్ దొర, భరత్ నాయక్, మండల తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీ



**పలాస, ఆగస్టు14(వార్త):** కాశీబుగ్గ ప్రజ్ఞ జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు మూడు రోడ్ల జంక్షన్, పాత బస్ స్టాప్ వద్ద మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఏవీకే శాస్త్రి, ప్రిన్సిపాల్స్ నారాయణ, ఖగేష్, ఈశ్వరరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠరావు, పట్టణ అధ్యక్షుడు వైశ్యరాజు మోహన్ రాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఘనీ, కంచరాన భుజంగరావు, కోమటూరి పాపారావు, టౌన్ ప్రధాన కార్యదర్శి గొంటు అప్పారావు, పొట్నూరు తారకేశ్వరరావు (చిన్ని), కృష్ణారావు, జనసేన నాయకుడు కేదారినాథ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## బీజేపీ తిరంగ ర్యాలీ

**కోటబొమ్మాళి, ఆగస్టు 14(వార్త):** అజాదికా అమృత మహోత్సవాల్లో భాగంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ కోటబొమ్మాళి మండల అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండా పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మెట్ట మన్మధరావు, జనసేన జిల్లా కార్యదర్శి పల్లి కోటేశ్వరరావు, స్థానిక విక్టరీ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలకు బస్సు సర్వీసులు

**కోటబొమ్మాళి, ఆగస్టు 14 (వార్త):** గ్రామీణ ప్రాంతాలకు సైతం ఆర్టీసీ మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కోటబొమ్మాళిలో శ్రీకాకుళం ఆర్టీసీ 1, 2 డిపోలకు చెందిన బస్సులు శ్రీకాకుళం నుంచి విశాఖపట్నంకు రెండు బస్సులు, శ్రీకాకుళం నుంచి విజయవాడకు రెండు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన డిపో మేనేజర్లతో మాట్లాడుతూ కోటబొమ్మాళి నుంచి విశాఖపట్నంకు గతంలో ఒక ఎక్స్ ప్రెస్ సర్వీస్ నడిచేదని, దానిని నిలిపి వేయటం వల్ల చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. దీంతో ఆ సర్వీసులు పునరుద్ధరించాలని కోరానని దీనికి ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులు ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఒకటో డిపో మేనేజర్ కె.ఆర్.ఎస్.శర్మ, రెండో డిపో మేనేజర్ పీవీఎన్‌కె రాజు, టెక్కలి డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసరావు, స్థానిక నేతలు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, కర్రి అప్పారావు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న టెక్కలి సీఐ శ్రీనివాసరావు



**కోటబొమ్మాళి, ఆగస్టు 14(వార్త):** టెక్కలి రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస రావు బుధవారం కొత్తమ్మతల్లికి పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, ఆల య అర్చకులు కమ్మకట్టు రాజేష్ ఆహ్వానం పలికారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సీఐ సందర్శిం చారు. ఆయన వెంట ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీ, పోలీ సులు ఉన్నారు.

## ఎస్పీని కలిసిన టెక్కలి సీఐ



**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు14 (నేడు న్యూస్):** సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో టెక్కలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస రావు బుధ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి శారు. సీఐ శ్రీనివాసరావు ఇంటలిజన్స్ విభాగం నుంచి టెక్కలి రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టారు.

## ఎంపీడీవోగా ఫణీంద్ర కుమార్ బాధ్యతల స్వీకరణ

**కోటబొమ్మాళి, ఆగస్టు 14 (వార్త):** కోటబొమ్మాళి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కుప్పిలి ఫణీంద్రకుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గడిచిన సార్వత్రిక ఎన్నికల ముందు ఇక్కడ పనిచేసి బదిలీపై విజయనగరం వెళ్లారు. మళ్లి అక్కడ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎంపీ డీవోగా పని చేసిన ఎచ్చర్ల పద్మజ బదిలీపై వెళ్లారు. ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన ఫణీంద్రకుమార్‌కు మండల పరిషత్ సిబ్బంది, ఈవోపీఆర్‌డీ, సూపరింటెండెంట్లు స్వాగతం పలికారు.

## పోలీస్ పరేడ్ పరిశీలన

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 14 (వార్త):** పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో పోలీస్ పరేడ్‌ను జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఏఆర్ డీఎస్పీ ఎల్.శేషాద్రి పరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మైదానంలో వాహనాల పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, బందోబస్తుపై అధికారులతో చర్చించారు. ఆయన వెంట ఏఎస్పీ జి.ప్రేమ్ కాజల్, డీఎస్పీ ఎల్.శేషాద్రి, ఆర్ఐ కె.నర్సింగరావు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ 'స్వాభిమాన్'

**శ్రీకాకుళం, ఆగస్టు 14 (వార్త):** మూడవ శుక్రవారం దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ (స్వాభిమాన్)ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈనెల 16న ఉదయం పది గంటల నుంచి 12 గంటల వరకూ వినతులు స్వీకరిస్తామన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గల గ్రీవెన్స్ హాల్ లో దివ్యాంగుల నుంచి వినతులు స్వీకరిస్తామన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కళాకారుల సమస్యలు పరిష్కరించండి

**ఆమదాలవలస, ఆగస్టు 14(వార్త):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు రౌతు వాసుదేవరావు, గంట సూర్యనారాయణ మువ్వల వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్ల శ్రీనివాసరావును బుధవారం విశాఖపట్నంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. కళాకారులకు కళాకారులకు పింఛన్లు పేద కళాకారులకు స్థలాలు కేటాయించి ఇల్లు మంజూరు చేయాలన్నారు. చాలామంది కళాకారుడు ప్రదర్శన కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్నందున వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కళాకారులు సాధన చేసేందుకు,నైపుణ్య ప్రదర్శన చేయటం కోసం ప్రతి మండలంలో ఆడిటోరి ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని, ప్రసిద్ధి చెందిన దేవాలయం వద్ద కళాకారులకు ప్రదర్శనలు ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని అధ్యక్షుడికి ఇచ్చిన వినతి పత్రంలో కళాకారులు పేర్కొన్నారు. సమస్యలు విన్న అధ్యక్షుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు కళాకారులు తెలిపారు.



## రోడ్డు నిర్మాణం పూర్తి చేయండి

**పలాస, ఆగస్టు 14(వార్త):** కాశీబుగ్గ గాంధీనగర్ రోడ్డులో త్వరిత గతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. కాశీబుగ్గ గాంధీనగర్ రోడ్డులో మున్సిపల్ అధికారులు తొల గించిన ఆక్రమణ స్థలాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలగించిన ఆక్రమణ స్థలంలో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. ఆమె వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, సాసుమాన చంద్రమౌళి, జోగ మల్లి, మల్లా శ్రీనివాసరావు, చంద్రశేఖర్ త్యాడి పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించండి



**పలాస, ఆగస్టు 14(వార్త):** పేదలకు మూడు పూటలు భోజనం పెట్టి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. శుక్రవారం ఉదయం పలాసలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామన్నారు. కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో ప్రారంభానికి సిద్దం చేసిన అన్నా క్యాంటీన్ బుధవారం టీడీపీ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు అన్నా క్యాంటీను విస్మరించారని, పేదల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, టంకాల రవిశంకర్ గుప్తా, కొరికాన శంకర్, సాసుమాన చంద్రమౌళి, మల్లా శ్రీనివాసరావు, జోగ మల్లి, కొత్త సత్యం, మున్సిపల్ డీఈ కనకరాజు, ఏఈ అవినాష్ పాల్గొన్నారు.

## జీడి కార్మిక సంఘ నాయకులకు సన్మానం



**పలాస, ఆగస్టు 14(వార్త):** జీడి కార్మికుల సంఘంలో క్యాషు, రైస్ మిల్లు లేబర్ యూనియన్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, కార్యదర్శి సానా ఈశ్వరరావు, కోశాధికారి కోనారి రాములను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాసుమాన చంద్రమౌళి, కొరికాన శంకర్, యవ్వరి మోహనరావు, జగదీష్ పండా, దాస్, దేవుడు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చెన్న దృష్టికి సమస్యలు

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 14 (వార్త):** సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని ఆయన క్యాంపు కార్యాలయంలో సివిల్ సప్లై కాంటాక్ట్ ఔట్‌సోర్సింగ్ యూనియన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశగా ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. రెగ్యులైజ్ చేయాలని, అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ న్యాయం చేసేందుకు కృషి చేస్తానని యూనియన్ నాయకులు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు నర్సింగరావు, రాజేశ్వరి, సురేష్, కుమార్, అమర్ తదితరులున్నారు.





* ఎమర్జెన్సీకి కేసులు వచ్చినా పట్టించుకోని సిబ్బంది * ఆ విభాగం బయట గంటకుపైగా అంబులెన్స్‌లోనే క్షతగాత్రుడు * వార్డులోకి తీసుకువెళ్లేందుకు ముందుకురాని సిబ్బంది * చోద్యం చూస్తున్న వైద్యులు * నిలదీసిన క్షతగాత్రుల కుటుంబీకులు

# రిమ్స్ వైద్యుల నిర్లక్ష్యం





**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు14 (వార్త):**శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి (రిమ్స్) లో కొందరు వైద్యులు, సిబ్బంది వల్ల ఆసుపత్రికి చెడ్డపేరు వస్తోంది. రణస్థలం కూడలి వద్ద జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యూబీ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్న లావేరు మండలం ఇజ్జాడపాలెం గ్రామానికి చెందిన పతివాడ సన్యాసినాయుడు తీవ్రంగా గాయపడ్డారు. విధులు ముగించుకుని ఆయన ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా విశాఖ వైపు వెళుతున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన రెండు కాళ్లు విరిగిపోయాయి. ఎమర్జెన్సీ వార్డుకు సన్యాసినాయుడిని మంగళవారం కుటుంబీకులు అంబులెన్సు లో తీసుకువచ్చారు. అంబులెన్స్ నుంచి క్షతగాత్రుడికి వార్డులోకి తీసుకువెళ్లేందుకు వైద్యులు, సిబ్బంది ఎంతసేపటికీ రాలేదు. గంటసేపు క్షతగాత్రుడు అంబులెన్స్‌లోనే ఉండిపోవాల్సివచ్చింది. దీంతో క్షతగాత్రుడి బంధువులు ఎమర్జెన్సీ వార్డులోకి వెళ్లి వైద్యులను, సిబ్బంది నిలదీశారు. దీంతో ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు ఒక్కసారిగా బిక్కముఖం వేశారు. ఎమర్జెన్సీ కేసులను పట్టించుకోకపోవడం ఏంటని, ఇది ఆసుపత్రేనా కాదా, మీరు పనిచేస్తున్నారా ఆడుకుంటున్నారా.. ఇలా కుటుంబీకులు వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ వార్డులోనే ఇలా ఉంటే మామూలు వార్డుల్లో ఇంకెలా ఉంటుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళతామని గట్టిగా కేకలు వేయడంతో అప్పటికప్పుడు సిబ్బంది వచ్చి క్షతగాత్రుడిని లోపలికి తీసుకువెళ్లేందుకు యత్నించారు. ఆ సంఘటనను చూసిన వారంతా కొందరు వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

### మతం ఆధారంగానే..

# దేశ విభజన అన్యాయం

* ఆ సమయంలోనే లక్షలాది మంది ఊచకోత
* ఇది చాలా దారుణం
* బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాట రావుబాబ్జీ
* నగరంలో దేశ విభజన భయానక స్మారక దినం



**శ్రీకాకుళం, ఆగస్టు 14 (వార్త):** దేశ విభజన భయానక స్మారక దినం సందర్భంగా బుధవారం శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో బీజేపీ జిల్లా శాఖ ఒక సదస్సును నిర్వహించారు. బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యవక్త పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రావుబాబ్జీ మాట్లాడారు. ఆగస్టు 14న భారత దేశాన్ని అప్పటి బ్రిటీష్ పాలకులు రెండు ముక్కలు చేశారన్నారు. ఈ సందర్భంగా లక్షలాది మంది ఊచకోతకు గురయ్యారని, ఇది అత్యంత దారుణమైన దుర్ఘటన అని తెలిపారు. మతం ఆధారంగా దేశాన్ని ముక్కలు చేయడం అన్యాయమన్నారు. సదస్సు అనంతరం అసువులు వాసిన వారికి నివాళులు అర్పిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఇంచార్జ్ పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శవ్వాన ఉమామహేశ్వరి, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు, పాట్నూరు రమేష్ చక్రవర్తి, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ పసుపులేటి సురేష్ బాబు సింగ్, రేజేశ్వరరావు, మెట్ట మన్మధరావు, మహిళా మోర్చా సూర్యకుమారి, బి.రాజేశ్వరి, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి, గుజ్జల రాజు వెంకట్, గురుగుబెల్లి రాజు, పారనంది విజయకుమార్ , పూజారి చల్లయ్య, సోమేషన్, ఉమామేశ్వర్ రావు, ఆరంగి తిరుపతి రావు, గూన మీనాకుమార్, మెట్ట తిరుమలరావు, మేధావులు, వ్యాపారులు, లాయర్లు, ఉపాద్యాయలు తంగుడు తిరుపతిరావు, పి గోపాలరావు, ఎం.విశ్వేశ్వరవు, పి విజయ భాస్కర్ రావు, ఆర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## కార్జీ వీధి కల్వర్టుకి మోక్షం

**ఇచ్ఛాపురం, ఆగస్టు 14 (వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో 10, 14, 15, మరియు 9 వార్డుల కి అనుసంధానం గా ఉన్న కీలక కల్వర్టు కి మోక్షం లభించింది. శిథిలావస్థకు చేరుకున్న ఈ కాలువ పై ఐదు ఏళ్ళు గా కవర్ స్లాబ్ వేయాలని చెప్పిన పట్టించు కోలేదు. ఎట్టకేలకు కవర్ స్లాబ్ పనులు చేపడుతున్నారు. కమిషనర్ రమేశ్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర పనులు పరిశీలిస్తున్నారు.

### కోటబొమ్మాళి ఆసుపత్రిని..

# మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతా

* 30 పడకలను 50 పడకలుగా మార్చుతాం * సిబ్బంది ప్రవేటు ఆసుపత్రికి దీటుగా పనిచేయాలి
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు * కోటబొమ్మాళి ఆసుపత్రి తనిఖీ



**కోటబొమ్మాళి, ఆగస్టు14 (వార్త):** కోట బొమ్మాళి 30 పడకల ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చుదిద్దుతానని అందులో భాగంగానే 30 పడకలను 50 పడకలుగా మార్చేందుకు చర్యలు చేపడతానని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్యకార శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుప్రతిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గోడలకు పేపర్లు అంటించకుండా చర్యలు చేపట్టాలని, ఒక నోటీస్ బోర్డును ప్రత్యేకంగా పెట్టుకోవాలని తెలిపారు. అలాగే ఇన్ పేషెట్లుకు, అలాగే రోగులతో సహాయంగా వచ్చిన వారికి భోజన సౌకర్యాం కల్పించేందుకు ఎదో ఒక హొటల్‌కు కాంట్రాక్ట్ ఇవ్వాలని ఆయన సూచించారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న జనరల్ సర్జన్, గ్రేడ్ వన్ పార్మసిట్ ఆఫీస్ సబార్డినేట్, ఎన్స్‌ఏస్ సర్జన్, ఎలక్ట్రిషన్, పోస్టులు భర్తీకి హామీ ఇచ్చారు. పోస్టు మార్టం గదికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, మరుగుదొడ్లు మెరుగు పరచాలని, అన్ని గదులలో ఫ్యాన్లు సక్రంగా తిరిగేలా చూడాలని ఆయన తెలిపారు. సిబ్బంది తమ విధులు సమయపాలనతో నిర్వహించాలని, ఆసుపత్రిని ప్రైవేటు అసుపత్రికి దీటుగా తీర్చిదిద్దాలన్నారు. మరో వారం రోజుల్లో ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎవ్వరికి చెప్పకుండా ాకస్మికంగా ఆసుపత్రికి పరిశీలనకు వస్తుంటానని, అందుబాటులో లేని వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డీసీహెచ్ఎస్ నూర్తి కళ్యాణబాబు, ఆసుపత్రి సూపరెండెంట్ పొన్నాడ గణేష్, రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్రరామ క్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, దేశం నాయకులు పూజారి శైలజ, కర్రి అప్పారావు, సాసుమంతు అనందరావు, దేవాది సింహాద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతు శాస్త్రవేత్తగా మారాలి

**హిరమండలం, ఆగస్టు 14 ( వార్త ):** సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేపడుతున్న ప్రతి రైతు వ్యవసాయ శాస్త్రవేత్తగా తయారు అవ్వాలని మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య కోరారు. బుధవారం మండలంలోని కిట్టాలపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు మన్య దీపిక, ఏపీ సిఎన్ఎఫ్ సభ్యులు, వి ఏ ఏ, రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు వ్యవసాయ అధికారి సంధ్య మాట్లాడుతూ రైతులకు మెరుగైన వ్యవసాయ పద్ధతి ద్వారా అధిక దిగుబడును సాధించేందుకు పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రైతులు పంట వేసినప్పటినుంచి చేతికి పంట వచ్చేంతవరకు సుమారు 14 వారాలపాటు పొలంబడి కార్యక్రమం పై అవగాహన నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువుల ద్వారా వ్యవసాయాన్ని పెంపొందించేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలో 30 మంది రైతులతో 25 ఎకరాలలో సేంద్రీయ ఎరువుల ద్వారా వ్యవసాయం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం రెండు ఎకరాలలో వ్యవసాయం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. రైతులు పండించిన పంటలను అధిక ధరలకు విక్రయాలు జరుపుకోవచ్చని ఆమె సూచించారు. పండించిన పంటలను శాంపిల్స్ ని సేకరించి అనంతరం రైతులకు ధ్రువీకరణ పత్రాలను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. దీని ద్వారా రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలుగా మారేందుకు దోహదపడుతుందన్నారు. ఈమెతోపాటు రైతులు ఉన్నారు

## చినుకు పడితే చిత్తడే... చిత్తడే



**హిరమండలం, ఆగస్టు 14 (వార్త):** కురిసింది మోస్తరు వానే.... వీధులు రొచ్చు రొచ్చుగా తయారయ్యాయి. కాలువల్లో మురుగునీరు ప్రవహించక వీధి రహదారులపైకి మురుగునీరు ప్రవహించింది. దీంతో ప్రజలు అడుగు తీసి అడుగు వేయాలంటే ఎక్కడ జారిపడిపోతామో అని భయపడుతున్నారు. పారిశుధ్యం అధ్వానంగా మారటంతో అంటూ వ్యాధులు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. బుధవారం మండలంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో హిరమండలం మేజర్ పంచాయితీ పరిధిలో మార్కెట్ వీధి జలమయం అయ్యింది. మార్కెట్ వీధితో పాటు, చిన్న కోరాడ, తదితర వీధుల్లో మురికి నీరు రహదారితే ప్రవహించింది. ఈ మేరకు ఎంజీఆర్ యువసేన అధ్యక్షుడు పోతురాజు శ్రీధర్, యువత చిన్నా, పండు లు మాట్లాడుతూ వర్షం కురిస్తే మురుగునీరు కాలవల్లో ప్రవహించక రహదారిపైనే ప్రవహిస్తుందన్నారు. దీని వలన ప్రజలు అంటురోగాలకు గురి అవుతున్నారని వారు తెలిపారు. మురిగి కాలువల నిర్వహణ సక్రమంగా లేకపోవటం వల్ల నాన్న ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. తక్షణమే మురుగు కాలువలలో పూడికతీత చేపట్టాలని వారు కోరారు

## పంచాయతీలకు పూర్వ వైభవం

భామిని, ఆగస్టు 14 (వార్త): పంచాయతీలకు పూర్వ వైభవం తెచ్చేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని జనసేన భామిని మండలం ప్రధాన కార్యదర్శి మడపాన అనీల్ కుమార్ తెలిపారు. గతంలో లేని విధంగా పంచాయతీల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించేందుకు పదివేల రూపాయలు నిధులు ప్రకటించడం పట్ల సర్పంచ్‌లు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

**మెళియాపుట్టి, ఆగస్టు 14 (వార్త):** గ్రామాలలో నిర్వహించనున్న సామాజిక తనిఖీ పారదర్శకంగా నిర్వహించడానికి ఉపాధిహామీ, పంచాయతీ రాజ్, ఐటీడీఏ ఇతరత్రా శాఖలకు సంబంధించిన సిబ్బంది సామాజిక తనిఖీ బృందం వారితో కలసి సమన్వయంతో గ్రామాలలో చేయాల్సి వ్యవహరించవలసి ఉంటుందని శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు అన్నారు. బుధవారం నాడు మెలియాపుట్టి మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమన్వయ సమా వేశంలో ఆయన మాట్లాడారు.గ్రామాలలో చేసిన పనులకు సంబంధించిన డేటాను సామాజిక తనిఖీ బృందం వారికి తూచా తప్పకుండా సమర్పించవలసిన అవసరం ఉందన్నారు. తనిఖీ సమయంలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించుకునే దిశగా సిబ్బంది పరస్పరం కలిసి పనిచేయాలన్నారు.

# ఆసుపత్రిలో పసికందు మృతి

### తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన - వైద్యుడి నిర్లక్ష్యమని ఆరోపణ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 14 (వార్త):** స్థానిక మా కొఠారి నర్సింగ్ హొమ్‌లో నవజాత శిశువు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే... శ్రీకాకుళం నగరంలోని ఎల్ బి ఎస్ కాలనీ దగ్గర అబ్దుల్ కలాం నగర్ కు చెందిన డబ్బీరు శివప్రసాద్ (36) ఇచ్ఛాపురం కృష్ణ నగర్ కు చెందిన కృష్ణ మహంతి కుమార్తె త్రివేణి మహంతి (24)ని వివాహం చేసుకున్నాడు. భార్య త్రివేణి మహంతి గర్భవతి కావడంతో శ్రీకాకుళంలోని వైద్యురాలు శశికళ వద్ద వైద్యసేవలు పొందుతున్నారు. సీమంతం నిమిత్తం త్రివేణిని కన్నవారు ఇచ్ఛాపురం తీసుకువచ్చారు. ఇచ్ఛాపురంలో త్రివేణి తల్లితండ్రులు కొఠారి నర్సింగ్ హొమ్‌కు మంగళవారం తీసుకువెళ్లారు. పురిటి నొప్పులతో బాధపడుతున్నా అక్కడి వైద్యుడు పట్టించుకోకపోవడంతో బుధవారం పురిటిలోనే మగశిశువు మృతి చెందింది. దీంతో ఆగ్రహంతో బంధువు లు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. అనంతరం పోలీసులను ఆశ్రయించారు.

# గ్రామాల్లో తిరంగ ర్యాలీ

**ఆమదాలవలస ఆగస్టు14 (వార్త):** భారత్ ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు తిరంగా యాత్రలో భాగంగా అక్కులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బొబ్బిలిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి యువమోర్చా, ఆమదాలవలస బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు చింతాడ అప్పారావు ఆధ్వర్యంలో అక్కులపేట, బొబ్బిలి పేటలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయభావం కలిగి ఉండాలని దేశం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడాలన్నారు కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొడ్డేపల్లి చిన్నబాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## జాతీయ జెండా ఎగురవేయాలి

అన్ని గ్రామాలలో ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు మహిళలకు సూచించారు. ఆజాదికా అమృత మహొత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో మహిళలు నిర్వహించాలన్నారు. జాతీయ భావాన్ని పెంపొందించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. బుధవారం మండల సమాఖ్య ఆవరణలో మహిళా ప్రతినిధులతో పాటు పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

## కేజీబీవీ పాఠశాల తనిఖీ

**సారవకోట, ఆగస్టు 14 (వార్త):** సారవకోట కేజీబీవీ పాఠశాలను బుధవారం పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి ఎం రోషిణి తనిఖీ చేశారు. మెనూ, తదితర వివరాలను ఆరా తీశారు. ఉదయం బాలికల కోసం తయారుచేసిన కిచిడిని స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో నిల్వ ఉన్న కూరగాయలను ఇతర సామగ్రిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ అరుణ్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413